# Eenadu

## పోలీసు ఉద్యోగాలకు వయోపరిమితి పెంపుపై సీఎం సుముఖత

**ఈనాడు, అమరావతి:** పోలీసు ఉద్యోగాలకు సంబంధించి వయో పరిమితిని రెండేళ్లు పెంచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సుముఖత వ్యక్తం చేశారని ఏపీ ఉపముఖ్యమంత్రి, హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఒక ప్రకటనలో వెల్లడించారు. వయస్సు సడలింపునకు సంబంధించి నిరుద్యోగుల నుంచి వస్తున్న డిమాండ్ల పట్ల ఆయన సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. నిరుద్యోగులందరికీ ప్రయోజనం చేకూరాలన్నదే తమ ధ్యేయమని చెప్పారు.